MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 66 | శుక్రవారం 15 మే 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# శక్తివంతమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్!

## శ్రీహరి కోట నుంచి అంతరిక్ష శక్తి

## నాగాయలంక నుంచి క్షిపణి శక్తి






విశాఖ నుంచి నౌకాదళ శక్తి

త్వరలో బంగారం ఉత్పత్తికి కేంద్రంగా ఏపీ

అమ్మా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు









**(అంకుశం, పుట్టపర్తి, మే 15):**

ఆంధ్రప్రదేశ్ శక్తివంతమైన రాష్ట్రం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎందుకంటే శ్రీహరి కోట నుంచి అంతరిక్ష శక్తి, నాగాయ లంక నుంచి క్షిపణి శక్తి, విశాఖ నుంచి నౌకాదళ శక్తి, త్వరలో బంగారం ఉత్పత్తికి కేంద్రంగా ఏపీ మారనుందని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఆమ్కా ప్రాజెక్టు సహా ఇతర రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. డీఆర్డీఓలో భాగమైన ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలోని అడ్వాన్సడ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్,

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు దుర్మార్గమైన చర్య ఖండిస్తున్నాం.


**– సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ**



**అంకుశం న్యూస్ విజయవాడ మే 15** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరలను పెంచడాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. తక్షణమే పెంచిన ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈరోజు ఉదయం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ పై రూ.3.29, డీజిల్ పై రూ.3.14, కిలో సిఎన్జి గ్యాస్ పై రూ.2 లు పెంచుతూ, తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రకటించింది. ఇటీవల కాలంలో లేని విధంగా ఈ ధరలను విపరీతంగా పెంచింది. 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరల భారం ప్రజలపై మోపటం దుర్మార్గం. నిన్నటిదాకా సోషల్ మీడియాలో బిజెపి కార్యకర్తలు “ఇతర దేశాల్లో డీజిల్ పెట్రోల్ ధరలు పెంచుతూ ఉంటే, భారతదేశంలో నరేంద్ర మోడీ పెంచకుండా పరిపాలిస్తున్నారంటూ” మోడీ ఫోటోలతో ఊకదంపుడు ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు ఆయా రేట్లను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరిచారు. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే దేశంలో మోడీ సర్కార్ కచ్చితంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల భారాలను ప్రజలపై మోపుతుందని సిపిఐతో సహా ప్రతిపక్ష పార్టీలన్నీముందే చెప్పాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, విదేశాంగ విధానాల ఫలితంగా ప్రజలపై భారాలు పడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకునే అనాలోచిత నిర్ణయాలకు మోడీ లొంగిపోయారు. ట్రంప్ ఆదేశాలను పాటిస్తూ భారతదేశ ప్రతిష్టను మంటగలిపారు. ఇరాన్, రష్యాల వద్దనుండి ఆయిల్ కొనొద్దంటూ ట్రంప్ చేసిన ఒత్తిళ్లకు తలొగ్గి ఆయిల్ కొనటం మానేశారు. ఒకవైపు ఆయిల్ కొరత ఉండగా, మరోవైపు ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ అనాలోచిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజలు, ప్రజాతంత్ర వాదులంతా మోడీ ప్రభుత్వ చర్యలను పెద్ద ఎత్తున ఖండించాలని కోరుతున్నాం. దేశ ప్రజలంతా పెట్రోల్, డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరల పెంపుపై ఎక్కడికక్కడ స్వతంత్రంగా, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయాలని సిపిఐ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం.

## ఏపీ ఇక అడ్వాన్స్డ్ ప్రదేశ్

**-- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్**




**(అంకుశం, పుట్టపర్తి, మే 15):**

ఆమ్కా ప్రాజెక్టు ఏపీ సహా దేశ రక్షణలో ఓ చారిత్రాత్మక అధ్యాయాన్ని జోడిస్తోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజ కంపెనీలతో పాటు రక్షణ రంగ పరిశ్రమల్ని ఆకర్షిస్తున్న ఏపీ పేరు అడ్వాన్సడ్ ప్రదేశ్ అని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. 5 జనరేషన్ ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల్ని తయారు చేస్తున్న రాయలసీమను మిలటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్సుగా అభివద్ధి చేయాలని ఆయన సూచించారు. రూ.15 వేల కోట్ల విలువైన పెట్టుబడితో ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ తో పాటు ఆధునిక ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఇలాంటి ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రాలు కేవలం కొద్దిదేశాల వద్ద మాత్రమే ఉన్నాయని.. ఇప్పుడు భారత్ కూడా ఆ సరసన చేరిందని అన్నారు. అమ్కా ప్రాజెక్టుతో తయారైన ఆధునిక యుద్ధ విమానాలు మన రక్షణ శక్తిని చాటేలా మన గగనశక్తిని చాటేలా పుట్టపర్తి నుంచి టేకాఫ్ అవుతాయని కేంద్ర మంత్రి వివరించారు. ఆ తరహా యుద్ధ విమానాలను పుట్టపర్తి నుంచి తయారు చేయబోతున్నామని తెలిపారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కూడా రూ.480 కోట్లతో ఆధునిక అటానమస్ అండర్ వాటర్ వ్యవస్థలను, టార్పెడోలను ఉత్పత్తి చేస్తుందన్నారు. ఇప్పటి వరకూ దిగుమతి చేసుకుంటున్న చాలా పరికరాలను కూడా స్వదేశీయంగా తయారు చేసుకోగలమని చెప్పారు. అంతకు ముందు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు సమక్షంలో 7 సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. రూ. 4460 కోట్ల పెట్టుబడులు, 6400 మందికి ఉద్యోగాలు కల్పించేలా ఈ ఒప్పందాలు కుదిరాయి. భారత్ ఫోర్జ్, రఘువంశీ మెషీన్ టూల్స్ , సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ , ఎన్ఐబీఈ గ్రూప్, పీఎంటీ డిఫెన్స్, చక్రవ్యూహ్ డైనమిక్స్ , ఇండస్ బ్రిడ్జ్ వెంచర్స్ సంస్థలు ఈ ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు ఆమ్కా ప్రాజెక్టులో నిర్మితం కానున్న అడ్వాన్సడ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ నమూనాతో పాటు భారత్ డైనమిక్స్ సహా వేర్వేరు సంస్థలు ఏర్పాటు చేసిన మిస్సైళ్లు, హ్యాండ్ గ్రెనేడ్ లు, టార్పెడో నమూనాలు, ఆధునిక తుపాకుల ప్రదర్శనను కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి సీఎం తిలకించారు. శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు టీజీ భరత్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్య ప్రసాద్, సవిత, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఏపీ సలహాదారు సతీష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో విద్యా విప్లవానికి శ్రీకారం

**-- అంగన్వాడీ కార్యకర్తలే ప్రభుత్వ పథకాల అసలైన బలస్తంభాలు**

**-- మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సూర్య కుమారి**




**(అంకుశం, విజయవాడ, మే 15):**

ఆంధ్రలో చిన్నారుల చదువులు (అచ్చ) ప్రాజెక్టుతో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యా విప్లవానికి నాంది పలుకుతుందని మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి తెలిపారు. స్థానిక ఇరిగేషన్ కాంపౌండ్ కార్యాలయంలోని ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ లో అచ్చ (ఆంధ్రాలో చిన్నారుల చదువులు) ప్రాజెక్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి లాంఛనంగా పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి మాట్లాడుతూ... అంగన్వాడీ కార్యకర్తల సేవలను అభినందిస్తూ, వారి సవాళ్లను, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. రాష్ట్రంలో ఏ పథకం అమలు కావాలన్నా, చిట్టచివరి లబ్ధిదారునికి చేరడంలో అంగన్వాడీ కార్యకర్తలే ప్రధాన భూమిక పోషిస్తారని ఆమె కొనియాడారు. ఎన్టీఆర్ జిల్లా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ....అంగన్వాడీ చిన్నారుల కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని రెండు ఆస్పిరేషన్ బ్లాక్స్ (పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం) మినహాయించి, మిగతా చోట్ల అంగన్వాడీల పనితీరులో గణనీయమైన మార్పు కనిపిస్తోందని చెప్పారు. నీతి ఆయోగ్ సహకారంతో వెనుకబడిన బ్లాక్స్లో కూడా అభివద్ధి సాధిస్తామని, చిన్నారులు మంచి పౌరులుగా ఎదిగేలా తమ టీం మొత్తం కషి చేస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎమ్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా 55,746 అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, ముందస్తు బాల్య విద్య వంటి సేవలు అందుతున్నాయన్నారు. 1975 లో ఐసిడిఎస్ (ఐఇఈ ) ప్రారంభమైనప్పుడు కేవలం పోషకాహారం అందించడమే లక్ష్యంగా ఉండేదని, ముఖ్యంగా రక్తహీనత ఉన్న మహిళలకు, పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. చిన్నారుల్లో 6 ఏళ్ల లోపు 85% మెదడు అభివద్ధి చెందుతుందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. అందుకే శారీరక,మానసిక ఎదుగుదలకు ఈ వయస్సు చాలా కీలకమని ప్రభుత్వం గుర్తించిందన్నారు.

# ఐరాసలో సంస్కరణలు చేపట్టాలి

ఐక్యరాజ్యసమితితో సహా ప్రపంచ పాలనా సంస్థల్లో అత్యవసర సంస్కరణలు చేపట్టాలని, బహుళపక్ష సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో 'ప్రపంచ పాలన, బహుళపక్ష వ్యవస్థ సంస్కరణలు' అనే అంశంపై సెషన్ నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన జైశంకర్, ఐక్యరాజ్యసమితి మరింత ప్రభా వవంతంగా పనిచేయాలంటే, భద్రతా మండలిని విస్తరిం చడంతో పాటు, సంస్కరణలు చేపట్టడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ స్థాయి సంస్థలు కాలం చెల్లిన నిబంధనలతో పనిచేస్తున్నాయని, అందువల్ల అంతర్జాతీయ ఆర్థిక, వాణిజ్య వ్యవస్థల పునర్నిర్మాణాన్ని భారత్ కోరుకుం టోందని ఆయన అన్నారు. ఈ సమావేశం తర్వాత జైశంకర్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. అందులో పరస్పరం అనుసంధానమైన నేటి బహుళ-ధృవ ప్రపంచంలో 'నమ్మకమైన, సంస్కరణలతో కూడిన బహుళపక్ష విధానం' అత్యవసరం అని, బ్రిక్స్ సమావేశంలో దీనిపైనే ప్రధానంగా చర్చించామని అన్నారు. "ప్రస్తుత కాలం ఇస్తున్న సందేశం చాలా స్పష్టం. సహకారం, చర్చలు జరపడం చాలా అవసరం. ఇప్పటికే సంస్కరణలు చేపట్టడం చాలా ఆలస్యమైంది. అందువల్ల ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత, తాత్కాలిక సభ్యదేశాల సంఖ్య పెంచాలి. లేకుంటే ఐరాస ప్రభావం, విశ్వసనీయత చాలా పరిమితంగా ఉండిపోయే అవకాశం ఉంది." ఇక ఐరాస సంస్కరణలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు రాత పూర్వక చర్చలు (టెక్స్ట్ బేస్డ్ నెగోసియేషన్స్) తక్షణమే ప్రారంభం కావాలని జైశంకర్ పేర్కొన్నారు. అలాగే బహుళపక్ష అభివృద్ధి బ్యాంకులను మరింత బాధ్యతాయుతంగా, మరింత బలంగా మార్చాల న్నారు. ఇందుకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నిర్మాణంలో అత్యవసర మార్పులు అవసరమని పేర్కొన్నారు. అలాగే వాతావరణ నిధులు (క్లైమేట్ ఫైనాన్స్), అభివృద్ధి నిధుల లభ్యతను పెంచాలని జైశంకర్ కోరారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) కేంద్రంగా పనిచేసే 'నిబంధనలకు కట్టుబ డి, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, అందరినీ కలుపుకు పోయే అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ' ఉండాలని అన్నారు.



### అరాగ్చీతో చర్చలు

బ్రిక్స్ సమావేశాల మధ్యలోనే ఇరాన్? విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్? అరాగ్చీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అరాగ్చీ మాట్లాడుతూ, భారత్? అధ్యక్షతన బ్రిక్స్ సభ్య దేశాల మధ్య మరింత సమన్వయం, విజయాలు సాధించగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికాతో జరిగిన యుద్ధం, కాల్పుల విరమణ పరిస్థితులు, వివాదాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల వివరాలను ఆయన జైశంకర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు హర్మూజ్ జలసంధిలోని తాజా పరిణామాలు, సముద్ర భద్రత, ప్రాంతీయ స్థిరత్వంపై తమతమ అభిప్రాయాలు పంచుకున్నారు.

### ఇరాన్‌తో స్నేహం

ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ వివాదాలకు దౌత్యపరమైన పరిష్కారాలు కనుగొనాలని, వాటికే భారత్ మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. భారత్-ఇరాన్ మధ్య ఎప్పుడూ స్నేహపూర్వక సంబంధాలు ఉంటాయని పేర్కొన్నారు.

### ద్వంద్వ విధానాలపై ఇరాన్ ఆగ్రహం

బ్రిక్స్ సమావేశం రెండో రోజున ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ, ఇరాన్‌లోని పౌరులపై, మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. పౌరులపై దాడులను అంతర్జాతీయ సమాజం ఖండించాలని, ద్వంద్వ విధానాలను వీడాలని ఆయన కోరారు. 'మినాబ్?లో ఒక చిన్నారి ప్రాణం కూడా, ప్రపంచంలో మరెక్కడైనా ఉండే చిన్నారి ప్రాణంతో సమానమని నిరూపించాలి' అని అన్నారు. ఐరాస భద్రతా మండలి సంస్కరణ అనేది ఒక ఐచ్ఛికం కాదు, అది ఐరాస మనుగడకే అత్యంత అవసరమని అరాగ్చీ స్పష్టం చేశారు. "ప్రపంచంలోని అన్ని ఖండాలు, ప్రాంతాలకు నిజమైన ప్రాతినిధ్యం వహించే కౌన్సిల్ మాకు కావాలి. అధికారం కేవలం కొద్ది మంది దుర్వినియోగ, దురాక్రమణ శక్తుల ప్రయోజనాల కోసమే కాకుండా, బాధ్యతాయుతంగా, సమానంగా పంపిణీ చేయబడే మండలి మాకు కావాలి" అని ఆయన అన్నారు. ఈ నిజమైన బహుళపక్ష విధానానికి బ్రిక్స్? కూటమి ఒక వెన్నెముకగా మారగల సామర్థ్యాన్ని కలిగి ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సోమ, శుక్రవారాల్లో ఆన్‌లైన్ విచారణలు

సుప్రీంకోర్టు ఇంధన పొదుపు చర్యలు చేపట్టింది. ఇక నుంచి వారంలో రెండు రోజుల పాటు ఆన్‌లైన్‌లోనే కేసుల విచారణ చేపట్టాలని నిర్ణయించింది. సోమ, శుక్రవారాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసులను విచారిస్తామని తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేశారు. ఆన్‌లైన్ విచారణ కోసం లింక్‌లను సకాలంలో పిటిషనర్లకు పంపించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. విచారణ సమయంలో సాంకేతిక అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్దేశించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపు చేపట్టాలని ప్రధాని మోదీ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈమేరకు సుప్రీంకోర్టు ఇంధన పొదుపు చర్యలు చేపట్టింది. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు సీజేఐ సహా ఇతర న్యాయమూ ర్తులు కార్ పూలింగ్ విధానాన్ని అనుసరించనున్నారు. రిజిస్ట్రీలోని వివిధ విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల్లో 50 శాతం మందికి వారంలో రెండ్రోజుల పాటు వర్క్ ఫ్రం హోం విధానాన్ని సుప్రీంకోర్టు ప్రకటించింది. ఇందుకోసం వీక్లీ రోస్టర్‌ను తయారు చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఇళ్ల నుంచి పనిచేసే వారు ఎల్లప్పుడూ ఫోన్ ద్వారా అందుబాటులో ఉండాలని, అవసరమైతే వెంటనే కార్యాలయానికి రావాల్సి ఉంటుందని తెలిపింది. సంబంధిత అధికారులు తమకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేసేలా నిర్ధారించుకోవాలని రిజిస్ట్రీకి సూచించింది. అయితే, వర్క్? ఫ్రం హోమ్ సమర్థవంతంగా లేదని సంబంధిత రిజిస్ట్రార్ అభిప్రాయపడితే, ఆయా శాఖ లేదా విభాగానికి అటువంటి



ఏర్పాట్లను పరిమితం చేయవచ్చు లేదా సవరించవచ్చునని సర్క్యులర్?లో పేర్కొంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు సుప్రీంకోర్టు ఈ చర్యలు చేపట్టింది.

### ఇంధన సంక్షోభంపై మోదీ సూచనలు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం తలెత్తింది. ఈ క్రమంలో భవిష్యత్?లో దేశంలో ఇంధన కొరత తలెత్తకుండా ప్రధాని మోదీ పలు కీలక సూచనలు చేశారు. ఇంధనం పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్?కు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అలాగే, ఏడాది పాటు బంగారం కొనవద్దని చెప్పారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఎప్పుడైనా పెరిగే అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. చిన్న చిన్న చర్యలతో దేశానికి మేలు చేయవచ్చునని అన్నారు.

### ప్రధాని పిలుపునకు విశేష స్పందన

అయితే, ప్రధాని మోదీ పిలుపునకు విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటికే ప్రధాని మోదీ సహా పలు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు తమ కాన్వాయ్‌లలోని వాహనాల సంఖ్యను గననీయంగా తగ్గించుకున్నారు. తాజాగా గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రజా రవాణాకు ప్రాధాన్యమిచ్చి, కాన్వాయ్‌ని వాడకుండా రైలులో ప్రయాణించి కురుక్షేత్రకు వెళ్లారు. అనంతరం రైల్వే స్టేషన్ నుంచి సైకిల్ తొక్కుతూ గురుకుల్ చేరుకున్నారు. ఆయన భద్రతా సిబ్బంది సైతం సైకిల్‌పైనే గవర్నర్‌ను అనుసరిస్తూ తమ విధులను నిర్వర్తించారు.

### ఢిల్లీలో వర్క్ ఫ్రం హోమ్

మరోవైపు, ఢిల్లీ ప్రభుత్వం కూడా ఇప్పటికే అనేక పొదుపు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఉద్యోగులకు వారంలో రెండు రోజులు వర్క్ ఫ్రం హోమ్ ప్రకటించింది. ప్రతి సోమవారం మెట్రోలో కార్యాలయాలకు రావాలని ఉద్యోగులకు సూచించింది. అధికారుల వాహనాలకు ఇచ్చే పెట్రోల్, డీజిల్‌లో 20 శాతం కోత విధించింది. సీఎం, మంత్రుల కాన్వాయ్‌ని సగానికిపైగా తగ్గించింది. మరోవైపు, ఇంధన ధరల పెంపుపై విపక్షాలు విరుచుకుపడ్డాయి. ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ తన వసూళ్లు ప్రారంభించారంటూ ఆరోపించాయి. పెట్రోల్, డీజిల్, గ్యాస్?పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశాయి. అయితే, ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయని ముందుగానే ఊహించామని తృణమూల్ కాంగ్రెస్ దుయ్యబట్టింది.

# మోదీ సర్కార్ చేసిన తప్పిదానికి ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారు

పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శుక్రవారం మోదీ సర్కార్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం చేసిన తప్పునకు సామాన్య ప్రజలు మూల్యం చెల్లించుకుంటున్నారని విమర్శించారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు భారీగా పెరిగిపోయాయి. దీనితో ప్రభుత్వ రంగ ఇంధన సంస్థలు ఆ భారంలో కొంత భాగాన్ని వినియోగదారులపైకి నెట్టాయి. దీనితో పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌కు రూ.3 చొప్పున పెరిగాయి. గత నాలుగేళ్ల లేదా అంత కంటే ఎక్కువ కాలంలో ఇంధన ధరలు పెరగడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. అయితే దీనిపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్? గాంధీ ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. "మోదీ ప్రభుత్వం తప్పు చేసింది. ప్రజలు మూల్యం చెల్లించుకుంటున్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలపై రూ.3 పెంచి షాక్ ఇచ్చారు. మిగిలిన వసూళ్లు వాయిదాల పద్ధతిలో జరుగుతాయి."

### సీఎన్‌జీ ధరలు కూడా పెరిగాయ్

మరోవైపు ఢిల్లీ, ముంబయి లాంటి నగరాల్లో సీఎన్?జీ ధరలు కూడా కిలోకు రూ.2 చొప్పున పెంచారు. పరిశ్రమ వర్గాల ప్రకారం, ఢిల్లీలో పెట్రోల్ ధర లీటర్?కు రూ.94.77 నుంచి రూ.97.77కు పెరిగింది. లీటర్? డీజిల్ ధర రూ.87.67 నుంచి ఇప్పుడు రూ.90.67కు చేరింది. అయితే రాష్ట్రాలు విధించే 'విలువ ఆధారిత పన్ను'లో ఉన్న వ్యత్యాసాల కారణంగా ఈ ధరలు ఆయా రాష్ట్రాలను బట్టి మారుతుంటాయి. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేశాయి. తర్వాత ఇరాన్ కూడా ప్రతిదాడులకు దిగి, హర్మూజ్ జలసంధిని దిగ్బంధనం చేసింది. దీనితో అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత




కీలకమైన హర్మూజ్ గుండా చమురు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీని ఫలితంగా ప్రపంచ మార్కెట్లో ముడిచమురు ధరలు 50 శాతానికి పైగా పెరిగాయి.

అయితే, పశ్చిమాసియా ఉద్రిక్తతలు వల్ల ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు పెరిగినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం దేశీయ ఇంధన సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచకుండా చూసింది. అయితే నాలుగు రాష్ట్రాలు, ఓ కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందువల్లనే కేంద్రం ఇంధన ధరలు పెంచలేదని, దీని వెనుక రాజకీయ ప్రయోజనాలు దాగున్నాయని, అప్పట్లోనే ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీని తర్వాత బంగాల్, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురువేసి, ప్రభుత్వాలను ఏర్పాటుచేసింది. బంగాల్‌లో అయితే మొదటిసారి కాషాయపార్టీ తన జెండాను పాతగలిగింది. అయితే విపక్షాలు అన్నట్లుగానే, అసెంబ్లీ ఎన్నికలు అయిన తర్వాత మోదీ సర్కార్, ఇంధన ధరలు పెంపు నిర్ణయం తీసుకుంది. దీనితో 2022 మే తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు అత్యంత గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి.

### రూ.3 పెంపు సరిపోతుందా?

తాజాగా పెంచిన ధరలు చాలా మంది భారతీయులకు భారంగా మారాయన్నది వాస్తవం. అయితే లీటర్? పెట్రోల్, డీజిల్?పై రూ.3 పెంపు అనేది చాలా ఎక్కువగా అనిపిస్తున్నప్పటికీ, వాస్తవానికి ఇది ఆయిల్? మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీ) భరిస్తున్న నష్టాన్ని తీర్చలేదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ముందు ఓఎంసీలు మంచి లాభాల్లో ఉన్నాయి. కానీ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ నష్టాలను భరిస్తూ వస్తోంది. ఈ యుద్ధం ఇంకొన్నాళ్లు కొనసాగితే, ప్రతి కంపెనీ తీవ్రమైన నష్టాలకు, ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది. నిపుణుల ప్రకారం, యుద్ధానికి ముందు బ్యారెల్ ముడిచమురు ధర సగటున 69 డాలర్లుగా ఉండగా, ఈ ఏప్రిల్?లో సగటున 114.48 డాలర్లకు, మే నెలలో ఇప్పటి వరకు సగటున 105.87 డాలర్లకు చేరుకుంది. దీని వల్ల ఓఎంసీలు భారీగా నష్టపోతున్నాయి. ఈ భారీ నష్టాలను పూడ్చుకోవాలంటే, లీటర్? పెట్రోల్ ధర రూ.28లు, లీటర్ డీజిల్ ధర రూ.33 వరకు పెంచితేకాని ఏఎంసీలకు బెనిఫిట్ ఉండదు. అయితే ప్రస్తుత భారత రాజకీయ వాతావరణంలో, ఇంతటి భారీ స్థాయిలో ఇంధన ధరలు పెంచడం సాధ్యం కాదని నిపుణులు అంటున్నారు.

## శక్తివంతమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్!

-మొదటిపేజీ తరువాయి

శిలాఫలకాన్ని ఇరువురు నేతలు ఆవిష్కరించారు. త్రివిధ దళాలకు రక్షణ ఉత్పత్తులను తయారు చేయనున్న కల్యాణీ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ఆధ్వర్యంలోని ఆగ్నేయాస్త్ర ఎనర్జెటిక్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, హెచ్‌ఎఫ్ సీఎల్ ప్రాజెక్టుల శిలాఫలకాలను కేంద్ర మంత్రితో కలిసి సీఎం ప్రారంభించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులోని డ్రోన్ సిటీలో ఏర్పాటు కానున్న 5 డ్రోన్ తయారీ, టెక్నాలజీ కంపెనీలను కూడా వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...'సత్యసాయి బాబా బోధనలతో ఈ ప్రాంతం నుంచి విశ్వ శాంతికి బాటలు పడ్డాయి. ఇప్పుడు పుట్టపర్తిలో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అడ్వాన్సడ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు రావటం ఎంతో కీలకంగా మారింది. దేశం గర్వించే వ్యూహాత్మకమైన రక్షణ కేంద్రంగా పుట్టపర్తి మారుతుంది. ఆమ్కా ప్రాజెక్టుతో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యసాధనలో ఏపీ ముఖ్యపాత్ర పోషిస్తుంది. భారత రక్షణ రంగాన్ని ఆధునీకరించటంతో పాటు బలోపేతం చేయటంపై ప్రధాని దష్టి సారించారు. ఆధునిక తరం స్టెల్త్ యుద్ధ విమానాలను తయారు చేసేలా అవీఇఅ ప్రాజెక్టు ఏర్పాటు అవుతోంది. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటటంలో ఆపరేషన్ సింధూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణ. ఆపరేషన్ సింధూర్ లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారై, టెస్ట్ చేశారు. అవీఇఅ లాంటి ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు. రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాజెక్టు వస్తుంది. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్ తో పాటు ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి మారుతుంది. అత్యంత వేగంగా ఈ ప్రాజెక్టును సాకారం చేయటంలో రక్షణ శాఖ, కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాయి.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్ అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పార్లమెంట్ సభ్యులు పార్థసారథిస్థానిక శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కందికుంట ప్రసాద్ జిల్లా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఎస్పీ సతీష్ కుమార్పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ జిల్లా అధికారులు పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నీట్ పేపర్ లీక్ కేసు

## ప్రధాన నిందితుడు అరెస్ట్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీకేజీ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ఒక ప్రొఫెసర్‌ను పుణెలో కేంద్ర దర్యాప్తు బృందం (సీబీఐ) శుక్రవారం అరెస్టు చేసింది. 'మహారాష్ట్రలోని లాతూరు ప్రాంతానికి చెందిన ప్రొఫెసర్ పీవీ కులకర్ణి రసాయన శాస్త్రంలో నిపుణుడు. ఆయన గత కొన్నేళ్లుగా నీట్ ప్రశ్నాపత్రం రూపొందించే అధికారిక నిపుణుల కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన ప్రస్తుతం పుణెలో నివసిస్తున్నారు. నీట్ ప్రశ్నపత్రాలను చూడడానికి ఆయనకు యాక్సెస్ ఉంది. అయినప్పటికీ ఆయన తన సొంత ఇంటిలోనే విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ క్లాసులు నిర్వహించినట్లు సీబీఐ దర్యాప్తులో తెలిసింది' అని సీబీఐ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై ఓ ఉన్నతాధికారి మాట్లాడుతూ, "ఈ కేసులో మరో నిందితురాలైన మనీషా వాఘ్మారే సాయంతో ప్రొఫెసర్ కులకర్ణి 2026 ఏప్రిల్ చివరి వారంలో పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి, తన కోచింగ్ సెంటర్‌లో చేర్చుకున్నారు. తరువాత నీట్-యూజీ పరీక్షలో వచ్చే ప్రశ్నలను, వాటి ఆప్షన్లను, సరైన సమాధానాలను స్వయంగా డిక్టేట్ చేశారు. ఆయన చెప్పిన ప్రశ్నలను విద్యార్థులు తమ నోట్‌బుక్స్‌లో చేతిరాతతో రాసుకున్నారు. మే 3వ తేదీన జరిగిన నీట్-యూజీ అసలు పరీక్ష పత్రంతో ఈ నోట్స్ అచ్చుగుద్దినట్లు సరిపోలింది" అని పేర్కొన్నారు. కాగా, మనీషా వాఘ్మారేను సీబీఐ మే 14న అరెస్టు చేసింది.

## ఐదు దేశాల పర్యటనకు ప్రధాని మోదీ

ఐదు దేశాల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అబుదాబి బయలుదేరారు. మే 15-20 వరకు యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాల్లో పర్యటించనున్నారు. ఆయా దేశాలతో వాణిజ్యం, సాంకేతికత, ఇంధనం, ఆవిష్కరణలు, హరిత వృద్ధి వంటి రంగాలలో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు చర్చలు జరపనున్నారు. అలాగే యూరప్, గల్ఫ్ ప్రాంతాలతో భారత్ సంబంధాలను మరింత పటిష్ఠం చేయనున్నారు. ఆరు రోజుల పాటు ప్రధాని మోదీ విదేశాల్లో పర్యటించనున్నారు.

### యూఏఈతో పర్యటనతో స్టార్ట్

ప్రధాని మోదీ మే 15న యూఏఈ పర్యటనతో తన విదేశీ యాత్రను ప్రారంభిస్తారు. అక్కడ యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌ను కలుస్తారు. నెహ్యాన్‌తో ఇంధన సహకారం, వాణిజ్యం, పెట్టుబడులు, ప్రాంతీయ సమస్యలపై చర్చిస్తారు. యూరప్ పర్యటనకు ముందు మోదీ యూఏఈలో నాలుగు గంటలు యూఏఈలో గడుపుతారు.

### నెదర్లాండ్స్ ప్రధానితో భేటీ

యూఏఈ పర్యటన తర్వాత మోదీ మే 15-17 తేదీలలో నెదర్లాండ్స్‌లో పర్యటిస్తారు. అక్కడ నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో చర్చలు జరపడంతో పాటు, కింగ్ విల్లెం అలెగ్జాండర్, క్వీన్ మాక్సిమాలను కలవనున్నారు. ఈ పర్యటనలో సెమీ కండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, ఆవిష్కరణలు, రక్షణ రంగం, నీటి నిర్వహణ వంటి రంగాలపై ప్రధాని మోదీ దృష్టి సారించే అవకాశం ఉంది. 2017 తర్వాత మోదీ నెదర్లాండ్స్‌లో పర్యటించడం ఇది రెండోసారి.

### స్వీడన్‌లో రెండు రోజులు మకాం

మే 17-18 తేదీలలో ప్రధాని మోదీ స్వీడన్‌లో పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్‌సన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈయూ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌తో కలిసి ఇరు దేశాధినేతలు యూరోపియన్ రౌండ్ టేబుల్ ఫర్ ఇండస్ట్రీలో సంయుక్తంగా ప్రసంగించే అవకాశం ఉంది. అలాగే ఏఐ, వర్ధమాన సాంకేతికతలు వంటి వాటిపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

### నార్వే ప్రధానితో ద్వైపాక్షిక చర్చలు

మే 19న నార్వేలోని ఓస్లోలో జరగబోయే మూడో భారత్-నార్డిక్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. అనంతరం నార్వే ప్రధాని జోనాస్ గార్ స్టోర్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో డెన్మార్క్, ఫిన్లాండ్, ఐస్‌లాండ్, స్వీడన్ దేశాల నాయకులు కూడా పాల్గొంటారు. మే 19-20 తేదీలలో ఇటలీలో పర్యటించనున్నారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, ఆ దేశ అధ్యక్షుడు సెర్గియో మట్టారెల్లాలతో మోదీ చర్చలు జరపనున్నారు. స్వచ్ఛ ఇంధనం, రక్షణ, సాంకేతిక రంగాలలో భారత్-ఇటలీ సహకారం పెరుగుతున్న నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యం సంతరించుకుంది.

### మోదీ పర్యటనపై యూఈఏ ఏమందంటే?

అలాగే తమ దేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించడంపై యూఏఈ అంతర్జాతీయ సహకార శాఖ సహాయ మంత్రి రీమ్ అల్ హషిమీ స్పందించారు. వాణిజ్యం, సాంకేతికతలో భారత్, యూఏఈ ద్వైపాక్షిక సంబంధాలు కొత్త శిఖరాలను అధిరోహిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ పర్యటన పట్ల తాము ఎంతో ఉత్సాహంగా ఉన్నామని చెప్పారు. ఇరు దేశాల సుదీర్ఘ భాగస్వామ్యంలో ప్రధాని మోదీ ఒక కీలక వ్యక్తిగా ఉన్నారని కొనియాడారు.

### ఈ టూర్ భారత్‌కు చాలా కీలకం : ఫియో

ప్రధాని ఐదు దేశాల పర్యటనకు ముందు భారత ఎగుమతి సంఘాల సమాఖ్య (ఫియో) కీలక వ్యాఖ్యలు చేసింది. మోదీ ఈ పర్యటన ఒక కీలకమైన తరుణంలో జరుగుతోందని అభిప్రాయపడింది. ఇది యూరప్, గల్ఫ్ ప్రాంతాలతో దేశ వాణిజ్య, పెట్టుబడి సంబంధాలకు కొత్త ఊపునిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది. యూరప్, గల్ఫ్ ప్రాంతాలతో భారతదేశ ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలకు ఈ పర్యటన చాలా ముఖ్యమైనదని పేర్కొంది. ఇంజినీరింగ్, స్వచ్ఛ ఇంధనం, టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డిజిటల్ ట్రేడ్ వంటి రంగాలలో భారతీయ ఎగుమతిదారులకు ఈ ఉన్నత స్థాయి సమావేశాలు కొత్త అవకాశాలను సృష్టిస్తాయని భావిస్తున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఫియో అధ్యక్షుడు ఎస్‌సీ రల్హాన్ వ్యాఖ్యానించారు. "యూఏఈ, ఈయూ దేశాల నాయకులతో ప్రధాని మోదీ జరిపే ఉన్నత స్థాయి సమావేశాలు విశ్వసనీయ ఆర్థిక భాగస్వామిగా, ప్రపంచ వృద్ధికి కీలక చోదకంగా భారత్ పెరుగుతున్న స్థాయిని నొక్కి చెబుతున్నాయి. ఇంజినీరింగ్, స్వచ్ఛ ఇంధనం, టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డిజిటల్ ట్రేడ్‌తో సహా పలు రంగాలలో భారతీయ ఎగుమతిదారులకు ఈ పర్యటన గణనీయమైన

# హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురము జిల్లా, మే15:** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ మండలంలోఅనంతపురము జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఉరవకొండ మండలం పరిధిలోని హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ లైనింగ్ పనులను క్షేత్రస్థాయిలో శుక్రవారం ఉదయం తనిఖీ చేశారు. జిల్లాలో సాగునీటి వ్యవస్థను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా, ఈ కాలువ లైనింగ్ పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

– ఈ సందర్భంగా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ, హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు గత సంవత్సరం చేపట్టడం జరిగిందనీ, ప్యాకేజ్ 88 నుండి 216.3 కిలోమీటర్ల పొడవునా కర్నూలు, అనంతపురం జిల్లాలో హంద్రీనీవా జలాలు ప్రవాహం ఉంటుందని, ఇందులో మన అనంతపురం జిల్లాలో 144 కి.మీ నుండి 216.3 కి.మీ పొడుగునా విస్తరించి ఉందని తెలుపుతూ ఇందులో ఎక్కడ కూడా గండ్లు పడకుండా సీపేజీ లీకేజీ లేకుండా లైనింగ్



పనులు జిల్లాలో 82 కిలోమీటర్ల పరిధిలో 6.50 కిలోమీటర్ల కాలువ లైనింగ్ పనులు గుర్తించి వాటి పనులు పురోగతిలో ఉన్న నేపథ్యంలో ఉరవకొండ మండలం కౌకుంట్ల, రామాపురం పరిధిలో జరుగుతున్న లైనింగ్ పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు.

– సాగు నీరు రైతులకు ఇబ్బంది కాకుండా ఉండేందుకు వీటిని అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని



అధికారులను మరియు కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాలని స్పష్టం చేశారు.

– ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుంతకల్ డివిజన్ శ్రీనివాస్ నాయక్,కాంట్రాక్టర్ ప్రతినిధి రామకృష్ణ యాదవ్, డిఈఈ రమణ, ఏఈలు సుదర్శన్ మూర్తి, రెవెన్యూ తదితర అధికారులు పాల్గొన్నారు.

# బాలల జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి







– కిషోరి వికాసం కార్యక్రమంలో చరిత ఫెర్రర్ పిలుపు

– బాలలకు అండగా ఉంటాం

– ఆర్డిటి ప్రతినిధి చరిత ఫెర్రర్

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 15 :**బాలల జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆర్డిటి సమస్త ఆధ్వర్యంలో బాలలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందని కిషోర్ వికాసం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిటి ప్రతినిధి చరిత ఫెర్రర్ పిలుపునిచ్చారు.

సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో ఈరోజు ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "కిషోరి వికాసం" కార్యక్రమాన్ని పెద్ద ముష్టూరు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చరిత ఫెర్రర్ ఆర్ డి టి అనంతపురము, ఉరవకొండ రీజినల్ డైరెక్టర్ కృష్ణవేణి హాజరయ్యారు. ఈ సందర్భంగా చరిత ఫెర్రర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరం వేసవి సెలవుల సందర్భంగా గ్రామాలలో 11 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికల కోసం "కిషోరి వికాసం" కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మే 2వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజుల్లో ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం బాలలు తమ జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, అలాగే సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోవడం అని వివరించారు. ఈరోజు నిర్వహించిన సెషన్‌లో "లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం మరియు ౧×౧/౼×౼" అనే అంశంపై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే, పిల్లలకు ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు ప్రత్యేకంగా పనిచేస్తున్న చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 100 లేదా ఉమెన్ హెల్ప్‌లైన్ 181 నంబర్లకు సమాచారం అందిస్తే తగిన సహాయం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి చైల్డ్ సేఫ్టీ కోఆర్డినేటర్ ఆదినారాయణ, కమ్యూనిటీ అర్గనైజర్ భాస్కర్, ఆరోగ్య సిబ్బంది వెంకటేష్, హిమబిందు, రాధ, ఐసిడిఎస్ సిబ్బంది గోవిందమ్మ, ఆశ కార్యకర్తలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలోఅడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

– కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు..

– జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, మే 15 :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద గురువారం అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏూవీజూ) డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బ్రాహ్మణపల్లి వద్ద అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏూవీజూ) డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చివరగా మాట్లాడారు.

– ఈ సందర్భంగా జిల్లా శ్యాం ప్రసాద్ కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ మరియు వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో భాగంగా, భారతదేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేసే దిశగా శ్రీ సత్యసాయి జిల్లాలో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ మరియు ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ (Aircraft Integration and Flight Testing Centre) కి శంకుస్థాపన చేసినందుకు గాను కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ?అలాగే, స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్‌తో పారిశ్రామిక వృద్ధి, ఆవిష్కరణలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ?ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం ముందుకు వచ్చి సహకరించిన రొద్దం మండలం, దొమ్మలపల్లి గ్రామ ప్రజలకు మరియు భూ యజమానులకు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధిలో మీరు భాగస్వాములు కావడం చాలా గర్వకారణం అని అన్నారు. ?ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వివిధ సంస్థల ప్రతినిధులకు, అధికారులకు, భద్రతా సిబ్బందికి మరియు మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## రైల్వే సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన

**అంకుశం న్యూస్ విజయవాడ మే 15:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో రైల్వే శాఖ పరంగా ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం రైల్వే డివిజనల్ ఇంజనీర్ మయాంక్ ఉపాధ్యాయ, పశ్చిమ నియోజకవర్గం ప్రత్యేక అధికారి ఎం. మధు, సుజనా ప్రాజెక్టు సెంటర్ ప్రతినిధి ఉదయ్ కుమార్ , ప్రముఖ సామాజిక వేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ కలసి శుక్రవారం ఉదయం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. గతంలో రైల్వేపరమైన సమస్యలు పరిష్కారం కోసం పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు గత నెల ఏప్రిల్ 21వ తేదీన ఈ ప్రతినిధి బృందం డివిజనల్ ఇంజనీర్ మయాంక్ ఉపాధ్యాయ తో కలిసి చర్చించిన నేపథ్యంలో నేడు సమస్యలున్న పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగింది.

1.ఫుట్ ఓవర్ బ్రిడ్జిను తిరిగి రీ ఓపెన్ చేయుటకు సేఫ్టీ పర్పస్ దృష్ట్యా ఇక్కడ పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని, అలాగే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు పారిశుధ్యం నిర్వహించు బాధ్యతను చేపడితే నిరుపయోగంగా ఉన్న ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ని పాదచారులకు ఇబ్బంది లేకుండా షెల్టర్ ,లైట్స్, ఇతర రిపేర్ వర్క్స్ చేసి పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకొని వస్తాం అని డివిజనల్ ఇంజనీర్ మయాంక్ ఉపాధ్యాయ తెలియజేశారు

2.రోడ్ అండర్ బ్రిడ్జి : కాళేశ్వర రావు మార్కెట్ టెలిఫోన్ ఎక్స్చేంజి ఆఫీస్ నుండి రైల్వే పార్సెల్ ఆఫీస్ వరకు కొత్తగా రోడ్డు అండర్ బ్రిడ్జి ఆవశ్యకతను డివిజనల్ ఇంజనీర్



మయాంక్ ఉపాధ్యాయ కు వివరించగా సదరు రోడ్ అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయుటకు సాధ్యాసాధ్యాలు పరిశీలించి పరిష్కారాన్ని తెలియచేస్తాం అన్నారు .

3 బి.ఆర్.టి.ఎస్ రోడ్ రైల్వే స్టేషన్ వరకు పొడిగింపు: మీసాల రాజారావు బ్రిడ్జి వద్ద నుంచి రైల్వే స్టేషన్ వరకు అసంపూర్తిగా వదిలేసిన బి.ఆర్.టి.ఎస్ రోడ్ ని పొడిగించి రైల్వే స్టేషన్ రోడ్ కి కలిపితే నగర ప్రజలకు సదరు రోడ్ నుండి రైల్వే స్టేషన్ మెయిన్ ఎంట్రన్స్ కి చేరుకోవటము సులభం అవుతుంది అని డివిజనల్ ఇంజనీర్ కు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి బృందం తెలియచేయటం జరిగింది. ఈ విషయమై మయాంక్ ఉపాధ్యాయ సానుకూలంగా స్పందించారు.

## టీడీపీ యువ నేత నారా లోకేష్ పర్యటన
# విజయవంతం ధర్మవరం టీడీపీ హర్షం

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 15 :** రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ యువ నేత నారా లోకేష్ నిన్నటి రోజున ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి ఆర్ డి టి హాస్పిటల్ సముదాయం వారి సేవలు స్వయంగా పరిశీలించి చూడడం జరిగింది. ఈ కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ పిలుపు మేరకు నియోజకవర్గం లోని బత్తలపల్లి తాడిమర్రి ధర్మవరం ముదిగుబ్బ తదితర ప్రాంతాలు మరియు ధర్మవరం 40 వార్డుల టీడీపీ నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొని ఈ పర్యటన విజయవంతం చేయడం పట్ల మరియు పుట్టపర్తి లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు యుద్ధ విమానాలు తయ్యా?రీ కేంద్రం శంకుస్థాపన కార్యక్రమం రాయలసీమ సత్య సాయి జిల్లా ప్రగతి కోసం కూటమి ప్రభుత్వం కృషి మరువలేనిది అని ధర్మవరం టీడీపీ నాయకులు బీమనేని మహేష్ చౌదరి,



నీలయ్య గారి ఫణి కుమార్, రూరల్ టీడీపీ నాయకులు మేకల రామాంజనేయులు, మదీనా మసీదు కమిటీ నాయకులు నాగూర్ హుసేన్,శ్రీ శైలం పురుషోత్తం గౌడ్ తలారి రమేష్ వంట రమేష్, కొత్త పేట అది, పట్టణ మైనార్టీ నాయకులు అస్లాం,మరియూ మైనార్టీ నాయకులు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పోతంశెట్టి వారి గోదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి

గోవుదానం హిందూ సాంప్రదాయంలో ఒకబాగమే

కొప్పవరం గ్రామంలో భక్తి భావంతో గోదాన కార్యక్రమం నిర్వహణ

పోతంశెట్టి కృష్ణారెడ్డి శ్రీమతి మంజు దంపతుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే15:** అనపర్తి మండలం కొప్పవరం గ్రామం శ్రీ సాయి గణేష్ పిరమిడ్ జ్ఞాన మందిరం నందు భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా గోదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పోతంశెట్టి కృష్ణారెడ్డి శ్రీమతి మంజు దంపతులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో గోదానం వంటి కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లిడి వీర రాఘవరెడ్డి, తాడి సూరారెడ్డి, దుర్గారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ పై కార్యక్రమాలకు వెళ్లి స్ఫూర్తి నింపిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చైర్మన్ పూల నాగరాజు, కార్యదర్శి జి శ్రీధర్ చౌదరి

**అంకుశం న్యూస్ అనంతపురము,మే15:** పెట్రోల్ డీజిల్ వినియోగం తగ్గించి ఇంధన పొదుపుచేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ తన కాన్వాయ్





వాహనాలను సంఖ్యను తగ్గించుకొని పొదుపు మంత్రం పాటిస్తున్నారు. అలాగే నేడు ఏపీలో నో వెహికల్ డే – కేబినెట్ నిర్ణయంతో ప్రతి శుక్రవారం అమలు నేపథ్యంలో సీఎం చంద్రబాబుని మంత్రి నారా లోకేష్ ని ఆదర్శంగా తీసుకున్న అనంతపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు ఈరోజు తన వాహనాన్ని పక్కనపెట్టి సైకిల్ పై ప్రభుత్వ ఆసుపత్రి వరకు వెళ్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ గారితో ఆసుపత్రిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధ్యక్షులు పూల నాగరాజు , ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి వారితో పాటు మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల మురళి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కృష్ణ కుమార్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సాకే వీరాంజనేయులు మైనార్టీ నాయకులు నౌషద్ తదితరులు సైకిల్ మీద వెళ్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ గారిని అడిగి పలు విషయాలు చర్చించి తెలుసుకున్నారు.

## టీటీడీ ఇన్నోవా కారు విరాళం

**అంకుశం న్యూస్ తిరుపతి మే 15:** చెన్నైకు చెందిన పోసన ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ శ్రీ మగేష్ సుందర్ శుక్రవారం టీటీడీకి రూ.40 లక్షలు విలువచేసే టోయోటా ఇన్నోవా హైక్రాస్ వి.జెడ్ మోడల్ కారును విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలో ముందు కారుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథంకు కారు తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఐ కృష్ణయ్య పాల్గొన్నారు.



## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి మే 15:** నెల్లూరు జిల్లా కావలికి చెందిన తిరుమలశెట్టి భవిష్ కృష్ణ అనే భక్తుడు శుక్రవారం టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి రూ.10,00,116 విరాళంగా అందించారు.

## ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలి.

అనంతపురం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య,

అనంతపురం ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ కే డి వి ప్రసాద్.

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 15:** పట్టణంలోని రెస్టారెంట్లు బార్లు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని అనంతపురం రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అనంతపురం ఎయిర్ఫోర్ట్ వింగ్ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ కే డివి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని (03) టు బి బార్లను అనగా శివశక్తి రెస్టారెంట్ అండ్ బార్, లీలా రెస్టారెంట్ అండ్ బార్, మయూరి బార్ అండ్ రెస్టారెంట్లను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి స్టాకులు పరిశీలించి రిజిస్టర్లను ఆన్లైన్ విధానమును వారు పరిశీలించారు. ఐ ఎం ఎల్ బాటిల్ల విక్రయాలను తప్పనిసరిగా ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారానే జరపాలని లైసెన్స్ దారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.



# పుట్టపర్తిలో ఆధునిక డయాలిసిస్ సెంటర్ ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

- పుట్టపర్తిలో ?7.4 కోట్ల క్యాన్సర్ కేర్ సెంటర్ పనులు పరిశీలించిన మంత్రి
- పేదలకు ఉచిత వైద్య సేవలే లక్ష్యం -- మంత్రి సత్యకుమార్ యాదవ్
- డయాలిసిస్ సేవలు గ్రామీణ పేదలకు గొప్ప ఊరట -- మంత్రి సత్యకుమార్ యాదవ్
- ప్రాణాలను కాపాడే ప్రతి సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శం -- మంత్రి సత్యకుమార్ యాదవ్





**అంకుశం న్యూస్ పుట్టపర్తి, మే 15:** పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ప్యాలియేటివ్ కేర్ అండ్ క్యాన్సర్ సెంటర్‌లో బెంగళూరు కిడ్నీ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆధునిక డయాలిసిస్ సెంటర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వైద్య సదుపాయాలను పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రస్తుతం అందిస్తున్న ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుమారు ?7.4 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న క్యాన్సర్ కేర్ మరియు ప్యాలియేటివ్ కేర్ సెంటర్ పనులను పరిశీలించి, నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారికి కేవలం చికిత్స మాత్రమే కాదు, మానసిక ధైర్యం, సాంత్వన మరియు గౌరవప్రదమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రం అభివృద్ధి చెందుతుండటం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా డయాలిసిస్ సేవలు గ్రామీణ మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తాయని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఖరీదైన వైద్యం భారంగా మారకుండా, సేవా భావంతో ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించేందుకు సంస్థలు ముందుకు రావడం సమాజానికి మంచి సంకేతమని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములైన బెంగళూరు కిడ్నీ ఫౌండేషన్ ప్రతినిధులను, వైద్య సిబ్బందిని మరియు శ్రీ సత్యసాయి సంస్థ సేవా కార్యకర్తలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పుట్టపర్తి వంటి ఆధ్యాత్మిక క్షేత్రంలో సేవా తత్వంతో నిర్మితమవుతున్న ఈ క్యాన్సర్ మరియు ప్యాలియేటివ్ కేర్ సెంటర్ భవిష్యత్తులో రాయలసీమ ప్రాంత ప్రజలకు గొప్ప ఆధారంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వైద్య సేవలు అందరికీ చేరేలా ప్రభుత్వం మరియు సేవా సంస్థలు కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్రీ శ్యామ్ ప్రసాద్ ఐఏఎస్, డిఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం, సేవా సంస్థ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు వద్దు - ప్రభుత్వ పాఠశాలలే ముద్దు....

- బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి...
- జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్






**అంకుశం న్యూస్ అనంతపురం ,మే 15:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఉన్నతల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని, అలాగే బడి ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం కనేకల్ మండల కేంద్రంలోని నేసే పేటఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగా పాఠశాలలో చేరిన పిల్లలతో కాసేపు ముచ్చటించి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు 2026 విద్యా సంవత్సరం పాఠశాలల ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కలిగించాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలు వద్దని ప్రభుత్వ పాఠశాలలే ముద్దని సమాజంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత గురించి అవగాహన పెంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరంలో ఎస్ ఎస్ సి ఫలితాలను పోలిస్తే ప్రస్తుతం 70 నుండి 77% వరకు పెరిగినట్లు కలెక్టర్ తెలిపారు. దీనికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు మరియు సౌకర్యాల కల్పనే అని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ప్రయోజనం పొందుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను కనీసం 20% వరకు పెంచాలని విద్యాశాఖ అధికారులను ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఈ లక్ష్యాన్ని సాధించడానికి విద్యాశాఖ ఉపాధ్యాయులు సిఆర్పిలు మరియు మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ తదితరులు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు
రానున్న ఏడు రోజులపాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్ల పై పెద్ద ఎత్తున ప్రచారం మరియు అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించబడుతుందని విద్యాశాఖ తో పాటు మెప్మా డిఆర్ డి ఏ , ఎంపీడీవో తదితర అధికారుల ఆధ్వర్యంలో ప్రతి మండలంలోనూ చురుకుగా ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ లక్ష్యాన్ని విజయవంతం చేయడంలో భాగంగా జిల్లాలోని కుటుంబాలు మరియు తల్లిదండ్రులందరూ తమ వంతు సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ పలువురి విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి వారితో సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో షేక్షావలి, ఎంఈఓ లక్ష్మయ్య , హెడ్మాస్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ మోరే శిక్షణ శిబిరంకు ఎంపికైన మచ్చా దత్త రెడ్డి

- విజయనగరంలో ప్రత్యేక శిక్షణ



**అనంతపురం జిల్లా అంకుశం రిపోర్టర్ మే15:** అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి భారత మాజీ సెలక్షన్ కమిటీ చైర్మన్ భారత జట్టుకు అనేక మ్యాచ్లకు వికెట్ కీపర్ గా చేసిన కిరణ్ మోరే ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి వికెట్ కీపర్ ల ప్రత్యేక శిక్షణా శిబిరానికి ఎంపికయ్యారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ సెలెక్టర్ ప్రముఖ వికెట్ కీపర్ కిరణ్ మోరే ఆధ్వర్యంలో విజయనగరం లోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నార్త్ జోన్ క్రికెట్ అకాడమీలో ఈ నెల 17వ తారీకు వరకు జరిగే రాష్ట్రస్థాయి వికెట్ కీపర్ల శిక్షణా శిబిరానికి మచ్చ దత్తారెడ్డి ఎంపికయ్యారు రాష్ట్రవ్యాప్తంగా 13 మంది సీనియర్ యువ వికెట్ కీపర్ లను ఈ శిక్షణా శిబిరానికి ఆంధ్ర క్రికెట్ సంఘం ఎంపిక చేసింది
జిల్లాకు చెందిన వికెట్ కీపర్ మచ్చా దత్త రెడ్డి ఆంధ్ర రాష్ట్ర జట్టుకి అన్ని గ్రూపులలో ప్రాతినిధ్యం వహించారు అండర్ 12 అండర్ 14 అండర్ 16 అండర్ 19 అండర్ 23 ఆంధ్ర రంజి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు వికెట్ కీపర్ కు ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించడంతో ఆ శిక్షణా శిబిరానికి మచ్చ దత్తారెడ్డిని ఎంపిక చేశారు

# బ్రాండ్ పేరిట బరితెగింపు!



**మెదక్, నల్గొండ :** పసిపిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ, వారి భవిష్యత్తుకు పునాది వేయాల్సిన అంగన్వాడీ కేంద్రాలు ఇప్పుడు అవినీతి తిమింగలాలకు కాసుల కురిపించే కేంద్రాలుగా మారాయి. నల్లగొండ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు, ట్యూబ్లైట్ల సరఫరా పేరుతో లక్షల రూపాయల ప్రజాధనాన్ని నిలువునా ముంచేశారు. బ్రాండెడ్ వస్తువుల ధరలు చూపించి.. నాసిరకం మోడళ్లను అంటగడుతూ దాదాపు రూ. 10 లక్షల మేర చేతివాటం ప్రదర్శించిన వైనం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ గా మారిందనే ప్రచారం జోరుగా సాగుతుంది.వాస్తవానికి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ప్రత్యేక చొరవతో అంగన్వాడీల రూపురేఖలు మార్చాలని భావిస్తే, క్షేత్రస్థాయి అధికారులు మాత్రం ఆయన ఆశయాలకు తూట్లు పొడిచినట్లు తెలుస్తుంది. మినరల్ ఫండ్స్ నిధులను మళ్లించేందుకు వేసవి సెలవులను అస్త్రంగా చేసుకున్న అక్రమార్కులు, బినామీ టెండర్లతో ఐసీడీఎస్ కార్యాలయాన్నే అవినీతికి అడ్డాగా మార్చేశారు. రూ. 2200 ఫ్యాన్కు బిల్లు పెట్టి రూ. 1400 వస్తువును సరఫరా చేస్తూ నయా స్కామ్కు తెరలేపారని జిల్లాలో జోరుగా చర్చలు సాగుతున్నాయి.నల్లగొండ జిల్లాలోని 802 అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు, 1060 కేంద్రాలకు ట్యూబ్లైట్లు సరఫరా చేసేందుకు కలెక్టర్ మినరల్ ఫండ్స్ నుంచి సుమారు రూ.20 లక్షలు కేటాయించారు. అయితే కాంట్రాక్ట్ నిబంధనలను సదరు కాంట్రాక్టర్ తుంగలో తొక్కినట్లు తెలుస్తుంది. టెండర్ ప్రకారం రూ. 2,243 విలువైన 'క్రాంప్టన్ హైస్పీడ్ హెచ్పీ ప్లస్' మోడల్ సరఫరా చేయాలి. కానీ వాస్తవికంగా సరఫరా అయింది మాత్రం కేవలం రూ. 1,400 విలువ చేసే 'సీవైండ్' మోడల్. అంటే ప్రతి ఫ్యాన్ మీద రూ. 843 నొక్కేసినట్లు విశ్వసనీయ సమాచారం.అంటే ఒక్క ఫ్యాన్ల కొనుగోలులోనే రూ. 7 లక్షల కుంభకోణం జరిగినట్లు అంచనాలు వేస్తున్నారు. ఇదే సమయంలో రూ. 264 విలువైన 'ఫిలిప్స్ 3-ఇన్-1 ఎల్ఈడీ' లైట్లకు బదులుగా, మార్కెట్లో కేవలం రూ. 110 లకే దొరికే అత్యంత నాసిరకమైన స్లిమ్ మోడళ్లను సరఫరా చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇందులో దాదాపు రూ. 2 లక్షల నిధులు పక్కదారి పట్టాయనీ స్థానికంగా వినిపిస్తుంది సాధారణంగా ఏప్రిల్లో జరగాల్సిన సరఫరాను కావాలనే వేసవి సెలవుల వరకు సాగదీసినట్లు సమాచారం. అంగన్వాడీ కేంద్రాలు మూసి ఉంటే.. ఎవరూ క్వాలిటీని తనిఖీ చేయరనేది వీరి మాస్టర్ ప్లాన్. జిల్లా కొనుగోలు కమిటీ పర్యవేక్షణ లేకుండానే మెటీరియల్ను నేరుగా సెక్టార్ ఆఫీసులకు పంపించి, సూపర్వైజర్ ల ద్వారా సంతకాలు చేయించుకోవడం వెనుక పెద్ద నెట్వర్కే ఉందనేధి అందరు గమనిస్తున్న విషయమే.ఈ మొత్తం స్కామ్ వెనుక ఐసీడీఎస్ కార్యాలయంలో ఏళ్ల తరబడి తిష్టవేసిన ఒక డిప్యుటేషన్ ఉద్యోగి పాత్ర ఉన్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. వాస్తవానికి నకిరేకల్ పరిధిలో ఉండాల్సిన ఆ వ్యక్తి, జిల్లా ఆఫీసులో చక్రం తిప్పుతూ హైదరాబాద్కు చెందిన తన బినామీలతో టెండర్లు వేయించి ఈ దోపిడీకి తెరలేపినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సంగారెడ్డి జిల్లాలో అంగన్వాడీలను అభివృద్ధి చేసిన అనుభవంతో నల్లగొండలోనూ అదే మార్పు తేవాలని వాస్తవికంగా కలెక్టర్ భావించి ఫిట్టింగ్ చార్జీలు కూడా తానే ఇస్తానని హామీ ఇచ్చి మరీ నిధులు కేటాయిస్తే.. క్షేత్రస్థాయిలో యంత్రాంగం మాత్రం ఆయన నమ్మకాన్ని వమ్ము చేస్తున్నట్లు వార్తలు వెలువడుతున్నాయినాణ్యత లేని ఫ్యాన్లు, ట్యూబ్లైట్ల వల్ల భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరు? కేవలం కమీషన్ల కోసం చిన్నారుల సౌకర్యాలను తాకట్టు పెట్టిన ఈ నిధుల వేటగాళ్లపై సమగ్ర విచారణ జరిపి, అక్రమార్కుల నుంచి కాజేసిన నిధులను రికవరీ చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు బలంగా కోరుతున్నారు. అలాగే అవినీతి తంతుకు తెరలేపిన వ్యక్తులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు విన్నవిస్తున్నారు.

## ఇంటర్ లో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానం



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 15:** ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చెరేందుకు విద్యార్థినిలు తమ తమ పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ లతో పూర్తి వివరాలు కోసం తమ కార్యాలయం లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ శ్రీమతి ఎమ్. వనిత వాణి కోరారు.ప్రభుత్వ విద్యా శాఖ ఆదేశాలు మేరకు ఉన్నత విలువలు తో కూడిన విద్యా విధానం ఇంటర్ లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో అమలులో ఉందని మధ్యాహ్న భోజనం, సౌకర్యం తో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నారా లోకేష్ పర్యటన ప్రతి కార్యకర్తలో స్ఫూర్తి నింపింది

- నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు... ఎమ్మెల్యే దగ్గుపాటి




**అంకుశం న్యూస్ అనంతపురం మే 15:** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటన ప్రతి ఒక్క కార్యకర్తలో స్ఫూర్తి నింపిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం జరిగిన నారా లోకేష్ పర్యటన విజయవంతం కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. పర్యటన విజయవంతమైన నేపథ్యంలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. నాలుగు రోజులపాటు శ్రమించి ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు చేశామని.. ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది లేకుండా కార్యక్రమం దిగ్విజయంగా సాగిందన్నారు. ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ విషయంలో ఆయన స్పందించిన తీరు అమోఘం అన్నారు. ఆయన కృషి వల్లనే ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ అయిందన్నారు. అనంతపురం నగరంలో పార్టీ శ్రేణులంతా నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికారన్నారు. దీని పట్ల ఆయన కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి, పత్రికా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల సమావేశంలో ఆయన చేసిన ప్రసంగం కూడా ప్రతి ఒక్కరిని చాలా ఆకట్టుకుందన్నారు. ప్రతి కార్యకర్తలు ఒక ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని నింపిందన్నారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసేలా స్ఫూర్తినిచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా మారుతుందని... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు విజయం సాధించి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమ విజయంలో నాయకులు, కార్యకర్తలు కృషి ఎంతో కృషి ఉందన్నారు. భద్రత విషయంలో పోలీసు అధికారులకు, సిబ్బందిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు.

## ఆర్డిటి విషయంలో ఆయన చూపిన చొరవకు రుణపడి ఉంటాంలి

భవిష్యత్తులో కూడా ఆర్డిటికీ ప్రభుత్వ సహకారం ఉంటుందన్న పరిటాల శ్రీరామ్



**అంకుశం న్యూస్ అనంతపురం మే 15:** ఐటి, విద్యాశాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేసిన కార్యకర్తలకు, మహిళలకు, యువతకు, నాయకులకు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం జరిగిన నారా లోకేష్ పర్యటనకు కార్యకర్తల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. ధర్మవరం నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి కార్యకర్తలు నాయకులు తరలివచ్చి మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. పుట్టపర్తి నుంచి రోడ్డు మార్గంలో వచ్చిన మంత్రి నారా లోకేష్ కు ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. పట్టణంలో ఆయనకు పూల వర్షం కురిపించి అభిమానం చాటుకున్నారు. బత్తలపల్లి మండల కేంద్రంలో ఒక జనసంద్రం కనిపించింది. కార్యకర్తలు భారీగా తరలి రావడంతో నాలుగు మార్గాల్లో పసుపు జెండాలు కనిపించాయి. నారా లోకేష్ కి జై అంటూ బత్తలపల్లి మండల కేంద్రం దద్దరిల్లింది. ఈ పర్యటనను ఇంత విజయవంతం చేసిన కార్యకర్తలకు పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో తొలిసారి నియోజకవర్గానికి రావడమే కాకుండా ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేయించినందున మంత్రి లోకేష్ కు ఈ స్థాయిలో స్వాగతం లభించిందని అన్నారు. ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాక ఇబ్బందికర పరిస్తితులు ఉన్న సమయంలో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రధానమంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షా తో ఇక్కడ పరిస్థితి అంతా వివరించారన్నారు. ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కావడంలో నారా లోకేష్ ది చాలా కీలకమైన పాత్ర ఉందన్నారు. ఇందుకు జిల్లా ప్రజలు ఎప్పటికీ ఆయనకి రుణపడి ఉంటారన్నారు. భవిష్యత్తులో కూడా ఆర్డిటికీ ప్రభుత్వ సహకారం ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు....

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,
- పోలీసు సిబ్బంది, హోంగార్డుల సమస్యల పరిష్కారానికి "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,



**అంకుశం న్యూస్ విశాఖపట్నం మే 15:** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, మే 15న "డయల్ యువర్ ఎస్పీ" (పోలీసు గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పలువురు పోలీసు సిబ్బంది తమ ఉద్యోగ రీత్యా మరియు వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీ గారికి తెలియజేశారు. జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని శుక్రవారం మధ్యాహ్నం 3 - 5 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు మరియు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది తమ వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను ఫోన్ ద్వారా నేరుగా ఎస్పీ గారికి తెలియజేశారు. సిబ్బంది నుంచి వచ్చిన వినతులను శ్రద్ధగా విన్న ఎస్పీ గారు, వాటిని పరిశీలన చేసి, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యమని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎటువంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా ఫోన్ నెంబరు 9121109400 కు సంప్రదించి తమ సమస్యలను తెలియజేస్తే, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.